# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 12 జులై, 2024 | పేజీలు : 06


## జర్నలిస్టులపై దాడులు ఖండిస్తున్నాం



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** ఉస్మానియా యూనివర్సిటీలో వార్తల సేకరణ కోసం వెల్లిన జర్నలిస్టులపై పోలీసుల దాడి చేసి పక్కకు నెట్టివేయడం, జర్నలిస్టులతో దుర్భాషలాడుతూ అసభ్యకరమైన పదజాలంతో ఇష్టానుసారంగా ప్రవర్తించడంపై టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, 143 జిల్లా అధ్యక్షులు పరకాల రవీందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్ లో జర్నలిస్టులతో కలిసి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో వార్తల సేకరనకు వెళ్ళిన జర్నలిస్టుతో పోలీసులు దాడి చేసిన తీరు తగదని, మీడియా పోలీసులు కలిసి పని చేస్తేనే శాంతి భద్రతలు పెంపోందుతాయని జరుగుతున్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు వేగంగా ప్రజలకు చూపించాలని ఆత్రుతతో సమాజ సేవ కోసం పని చేసేవారే జర్నలిస్టులని వారిపై అమర్యాదగా ప్రవర్తిస్తే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజే ఐజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, జర్నలిస్టులు రాము నాయక్, విక్రాంత్, రంగా చౌదరి, మురళీ కృష్ణ, చుక్కల మధు, రమేష్, రాహుల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆచరణీయం



**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్:** భూస్వాములు, పెత్తందారులపై అలుపెరుగని పోరాటం చేసిన యోధురాలు చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జీవితం ఆదర్శనీయమన్నారు. పాలకుర్తి కేంద్రంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిన క్రమంలో భూస్వాములను ఎదురించి లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ పోరాటం దేశానికే స్ఫూర్తిగా నిలిచిందన్నారు. చాకలి ఐలమ్మ లాంటి మహానుభావురాలు జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎక్కడ తప్పు జరిగినా ప్రశ్నించే ఒరవడిని ప్రజలు అలవర్చుకోవాలని, అప్పుడే తప్పులు జరగవన్నారు. నియోజకవర్గంలోని మండలాల్లో చాకలి ఐలమ్మ విగ్రహాలతో పాటు కమ్యూనిటీ హాళ్లను త్వరలో ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, విగ్రహ దాతలు పొన్న శ్రీనివాస్, పొన్న రవి, రజక సంఘం నేతలు మైలారపు వెంకటేశ్వర్లు, పొన్న ఉపేందర్, ఇల్లందుల ప్రతాప్, ఐలమ్మ వారసురాలు రాణి, పొన్న బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# 19న స్థలాల కోసం ధర్నా



**ప్రజాపక్షం /ధర్మసాగర్:** ఈనేల 19న నిరుపేదలకు ఇండ్ల స్థలాలకోసం జిల్లా వ్యాప్తంగా తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలను విజయవంతం చేయాలని హనుమకోండ సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రములో గురువారం మండల కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి హనుమకోండ సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి విచ్చేసి మాట్లాడుతూ రెండు సంవత్సరాలనుండి ప్రభుత్వ భూముల్లో నిరుపేదలు ఇళ్ల స్థలాలు పక్కా ఇల్లు కావాలని గత పది సంవత్సరాల నుండి సిపిఐ పోరాటాలు చేయటం జరుగుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేయటం జరిగిందని అన్నారు. వరంగల్ నగరంలో హనుమకోండ, కాజీపేట, ధర్మసాగర్, హసన్‌పర్తి, దామర, పరకాల, ఎలకతూర్తి, భీమదేవరపల్లి, శాయంపేటకేంద్రాల్లో వేలాది మంది గుడిసేలు వేసుకుని భూపోరాట కేంద్రాలు నడుస్తున్నాయని, అనేకమార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా పేదలకు పట్టాలు ప్రభుత్వం ఇవ్వటం లేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం పేదలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కేంద్రములో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం బొగు గనులను వేలం వేస్తామని మంత్రి కిషన్ రెడ్డి చేప్తున్నారని అన్నారు. బొగ్గు గనుల వేలం కేంద్ర ప్రభుత్వం నిలుపుదల చేసి కార్మికులను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. నీట్ పరీక్షలో అవకతవకలతో లక్షలాది మంది విధ్యార్థులు దేశవ్యాప్తంగా తమ భవిష్యత్ కోలుపోవటం జరుగుతుందని అన్నారు. నీట్ విధ్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రామగిరి అంకుష్, జిల్లా సిపిఐ సహాయ కార్యధర్శీ మద్దేల ఎల్లేస్, కార్యవర్గ సభ్యులు మునిగాల బిక్షపతి, మండల కార్యధర్శీకోట్టే వెంకటేష్.కర్రే లక్ష్మన్, మటుట మల్లయ్య, కోట్టేపాక రవి, మాలోతు శంకర్, చిలు బాబు, గోకల రాజయ్య, మునిగాల రత్నం, దేదాసు, తదితరులు పాల్గోన్నారు.

# పేదింటి బిడ్డలకు వరం
# కల్యాణలక్ష్మి



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** పేదింటి బిడ్డలకు వరం కల్యాణలక్ష్మి అని అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్‌రావు అన్నారు. 22వ డివిజన్ లబ్ధిదారులకు సంబంధించిన రూ. 10 లక్షలకు పైగా విలువైన కల్యాణలక్ష్మి చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి చేతుల మీదుగా 22వ డివిజన్ లబ్ధిదారులకు చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## సోమలక్ష్మిని ఆశీర్వదించిన మంత్రి కొండా సురేఖ

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమలక్ష్మి జన్మదినం సందర్భంగా మంత్రి కొండా సురేఖ మురళీధర్‌రావు ఆశీర్వాదం అందచేశారు. ఈ సందర్భంగా సోమలక్ష్మి పుట్టిన సందర్భంగా అటవీ, దేవాదాయ, ధర్మాదాయ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు స్వగృహంలో కలిసి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో రడం భరత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అయ్యుబ్‌లతోపాటు వరంగల్ తూర్పు నాయకులు పాల్గొన్నారని సోమలక్ష్మి తెలిపారు.



# వేగంగా చిన్నకాళేశ్వరం పనులు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచి రైతులకు అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో చిన్న కాళేశ్వరం పనుల పురోగతిపై ఇరిగేషన్, విద్యుత్, రెవెన్యూ, మేఘ కంపనీ అధికారులతోసమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూవీరపూర్‌చెరువు,మందిరంచెరువు ఆయకట్టు సర్వేపనులనుఆదివారం పూర్తి చేయాలని ఆదేశించారు. బీరసాగర్‌పంపుహౌస్‌లో పంపుల మరమ్మత్తులకు కావలసిన పరికరాలను తెప్పించి పనులు పూర్తి చేసి జూలై చివరికల్ల నీటిని ఎత్తి పోయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గోదావరినుండి అప్రోచ్ కెనాల్ ద్వారా నీరు రావడానికి ఇసుక తొలగింపునకు ఆదేశించడంజరిగిందన్నారు. బీరసాగర్ పంప్‌హౌస్‌వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ పనులు పూర్తయ్యాయనితెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్.ఈ మల్హార్, ఆర్డీవో మంగిలాల్, ఇరిగేషన్ ఈఈ యాదగిరి ఉన్నారు.

# త్వరితగతిన భూసేకరణ పూర్తి



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** జిల్లాలోని పరకాల రెవెన్యూ డివిజన్ పరిదిలోని ఎన్‌హెచ్ 163 గ్రీన్ కారిడార్ భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని, రైతులకు అందించాల్సిన పరిహారాన్ని వెంటనే అందించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. గురువారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్‌హెచ్ 163 గ్రీన్ కారిడార్ కోసం గుర్తించిన భూసేకరణపై రెవెన్యూ, సర్వే, ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ప్రావీణ్య మాట్లాడుతూఎన్‌హెచ్ నిర్మాణానికి సంబంధించిన వివిద అంశాలపై అధికారులతో చర్చించారు. పరికాల డివిజన్ పరిధిలోని ఆయా గ్రామాలలో మార్కెట్ వ్యాల్యూ వివరాలనుతెలుసుకున్నారు.రైతులతోఆర్డీఒ, తహాశీల్దర్లు చర్చించాలని సూచి ంచారు. అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, పరకాల ఆర్డీఒ డాక్టర్ కె.నారాయణ, ఎన్‌హెచ్ ప్రాజెక్టు డైరెక్టర్ మాధవి, తహాశీల్దార్లు భాస్కర్, జగన్‌మోహన్‌రెడ్డి, జ్యోతి వరలక్ష్మి దేవి, సుహాసిని ఉన్నారు.

# కుటుంబ నియంత్రణ పాటిస్తేనే మేలు

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి:** కుటుంబ నియంత్రణను పాటించి ఆరోగ్యంగా జీవించాలని ములుగు జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక జిల్లా వైద్యశాలలో ప్రోగ్రాం ఆఫీసర్స్, వైద్య సిబ్బందిచే ర్యాలీని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని, జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రోగ్రాం ఆఫీసర్స్, మెడికల్ ఆఫీసర్స్, వైద్య సిబ్బంది సమావేశం నిర్వహించారు. డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ఒక థీమ్ వెలువడడం జరుగుతుందని, ఈ సంవత్సరం థీమ్ సరైన సమయంలో గర్భధారణ, గర్భంల మధ్య అంతరం తల్లి బిడ్డలకు క్షేమదాయకం అని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ జనాభా ఎనిమిది వందల కోట్లు దాటిందని, భారతదేశ జనాభా రూ.




144కోట్లు దాటిందని తెలిపారు. ప్రపంచ జనాభా పెరుగుదలపై మాట్లాడుతూ ప్రపంచంలో మొదటగా జనాభాను అరికట్టాలని కుటుంబ నియంత్రణ పాటించాలని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్‌కుమార్, జిల్లా కార్యాలయ సిబ్బంది, డెమో తిరుపతయ్య, హెల్త్ ఎడ్యుకేటర్లు సంపత్, భాస్కర్ వివిద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి వచ్చిన సూపర్‌వైజర్స్ సిబ్బంది, ఏఎన్ఎంలు,ఆశాకార్యకర్తలు,తదితరులుపాల్గొన్నారు.

## కూలీలతో కలసి నాటు వేసిన ఝాన్సీరెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని మైలారం గ్రామంలో పొలంలో నాటు వేస్తున్న కూలీలను చూసి గురువారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పొలంలోకి దిగి రైతులు, రైతు కూలీలతో కలసి నాటు వేశారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించి వారి సమస్యలు తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. త్వరలోనే రైతు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్దగాని సోమయ్య, జైపాల్ రెడ్డి, విజేందర్ రెడ్డి, బుచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి మొక్కలు తొలగించిన మున్సిపల్ సిబ్బంది



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** వర్షకాలం సీజన్ ప్రారంభం కావడంతో కురిసిన వర్షానికి రోడ్డుకు ఇరువైపులా పిచ్చి చెట్లు మొలవడం ద్వారా దారి వెంట వచ్చేవారికి ఇబ్బందిగా మారడంతో గురువారం మున్సిపల్ సిబ్బంది, 2వ డివిజన్ కార్పోరేటర్ రవినాయక్ సంప్రదించడంతో తక్షణమే స్పందించి జీవీఎస్ఆర్ కాలనీలో రోడ్డుకు ఇరువైపులా చెట్లను జేసీబీ సాయంతో తొలగించారు. అలాగే దోమల నివారణ కోసం శానిటైజర్ పిచికారి చేయించారు. 2వ డివిజన్ కార్పోరేటర్ రవినాయక్ తక్షణమే సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రశాంతి, మున్సిపల్ సిబ్బంది, జవాన్ బిక్షపతి, కాలనీవాసులు లింగాల జనార్ధన్, వంశీ, కుక్కల రాజు, యుగంధర్, తాండూరి గోపి, యాకయ్య, మల్లయ్య దగ్గరుండి శుభ్రం చేయించారు. సీజనల్ వ్యాధులు వచ్చే ప్రస్తుత తరుణంలో ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకోవడంతో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాల నుంచి కాపాడుకోవడం జరుగుతుందని మున్సిపల్ సిబ్బంది తెలిపారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**మండల కేంద్రంలో కేంద్రం హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను బిజేపీ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజేపీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణ రెడ్డి శ్రీ వెకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద కేక్ కట్ చేసి గ్రామంలో స్వీట్లు పండ్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర బిజేపీ అధ్యక్షుడిగా అనేక సేవలందించారని అన్నారు. కరీంనంగర్ పార్లమెంట్ అభ్యర్థిగా వరుసగా రెండు సార్లు గెలుపొందిన బండి సంజయ్‌ని బిజేపీ పార్టీ గుర్తించిందని ఇందులో భాగంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్‌కు ప్రధాని మోదీ అవకాశం కల్పించారని



అన్నారు.రాష్ట్రంలో దేశంలో మోదీ నాయకత్వంలో బిజేపీ బలమైన శక్తిగా ఎదిగిందని రాబోయో రోజుల్లో బిజేపీని మరింత శక్తివంతంగా తీర్చి దిద్దడానికి నాయకులు కార్యర్తలు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు శ్రీమన్నారాయణ,నాయకులు ఐలయ్య యాదవ్,కొక్కు శ్రీనివాస్,యువజన అధ్యక్షుడు మనోజ్,దుర్గం తిరుపతి, గోగుల రాజేష్,అజ్మీరా వేణునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలు మరిచితిరేమి?

**ప్రజాపక్షం/తొర్రూరు :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బిజెపి తొర్రూరు పట్టణ శాఖ అధ్యక్షులు పల్లె కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మహబాదు జిల్లా తొర్రూరు మండల కేంద్రంలో బిజెపి తొర్రూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు అనేక హామీలను నెరవేర్చాలని మండల తహసీల్దారుకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా కుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను విస్మరించిందన్నారు. బిజెపి నాయకులు



రంగు రాములు, బొచ్చు సురేష్, పైండ్ల రాజేష్, మంగలపల్లి యాకయ్య, గడల శేఖర్, కాగు నవీన్, రాజు, సంతోష్, సందీప్, శ్రీనాథ్, భాస్కరాచారి, రాంమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది

### వెంకటాపూర్ కాంగ్రెస్ పార్టీ యూత్ మండలాధ్యక్షుడు వెంకటేష్

**ప్రజాపక్షం/వెంకటాపూర్:** ప్రకృతిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వెంకటాపూర్ కాం గ్రెస్ పార్టీ యూత్ మండలాధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేష్, లక్ష్మీ దేవిపేట పంచాయతీ కార్యదర్శి దుర్గ ప్రసాద్‌లు అన్నారు. గురువారం వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీ దేవిపేట గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటింటికి మొక్కలు ఇచ్చారు. కార్యదర్శి దుర్గ ప్రసాద్, వెంకటేష్‌లు మాట్లాడారు. చెట్లను పెంచడం వలన స్వచ్ఛమైన గాలి లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. రాష్ట్ర ప్రభు త్వం అటవీ సంపాదన కాపాడుకోవడానికి చర్యలు తీసుకుంటుందన్నారు. స్వచ్ఛమైన గాలిని పీల్చడం వలన అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. నాటిన మొక్కలను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు భాస్కర్, రాధిక, గ్రామస్తులు చిర్ర గణేష్, మునిగాల రామకృష్ణ, మా దుగుల సులోచన, ఎద్దు రాజేశ్వరి, పసుల ప్రమీల, గుండె సారమ్మ, తదితరులు పాల్గొన్నారు.




## గృహజ్యోతి బిల్లు రాని వారు సవరణ చేసుకోవాలి

**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణలో నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు ప్రకటనలో ఉచితంగా 200 యూనిట్ల కరెంట్ గృహాలకు వినియోగించుకున్న వారి గృహాలకు ఉచిత విద్యుత్(గృహజ్యోతి) అనే పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం క్రింద 200 యూనిట్ల లోపు వినియోగించుకున్న వారికి ఉచిత కరెంట్ జీవో బిల్లు రానివారు వారి దరఖాస్తులలో ఏమైనా సవరణలు ఉంటే మండల పరిషత్ కార్యాలయంలో సరిచేసుకోవాలని, అలాగే ఆనాడు దరఖాస్తులలో గృహజ్యోతికి పెట్టనివారు దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకోసం ప్రభుత్వం పోర్టల్ నేడు ఓపెన్ చేసిందని, ఎలక్ట్రిసిటీ ఏఈ చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు.

## వైభవంగా మహాయజ్ఞం

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** స్వస్తి శ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సంవత్సర, ఆషాఢశుద్ధ పంచమి నుండి పౌర్ణమి వరకు భూపాలపల్లి, మంజూరునగర్ నందు ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 11 రోజుల పాటు నిర్వహిస్తున్న శ్రీ అష్టముఖ గంధభేరుండా లక్ష్మీనారసింహ సుదర్శన మహాయజ్ఞనము మొదటి రోజు అంగరంగ వైభవంగా ప్రారంభం అయి తీర్థ ప్రసాదాల వితరణతో యజ్ఞ కార్యక్రమంను వేద పండితుల వేద మంత్రాల ఉచ్చారణతో దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ మహాయజ్ఞము కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి వారి సతీమణి, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్పర్సన్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా సివిల్ రైట్స్ డే

**ప్రజాపక్షం/మహాదేవపూర్;** జయశంకర్ జిల్లా లో సివిల్ రైట్స్ డేను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని ఆల్ ఇండియా యువజన సంఘం నాయకులు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగాల రామయ్య,జిల్లా కోఆర్డినేటర్ పొట్ట పోచయ్య,మండల అధ్యక్షుడు మెరుగు లక్ష్మ ణ్,ప్రధాన కార్యదర్శి మోటం వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసినట్లు గురువారం ప్రకటనలో కోరారు.సివిల్‌రైట్స్ డేను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని.ఎంతో ప్రాధాన్యత కలిగిన పౌర హక్కుల దినాన్ని జిల్లాలో కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సివిల రైట్స్ డేను పట్టించుకోవడం లేదని దీంతో అణగారిన వర్గాల సమస్యలకు పరిశ్కారం లేకుండా పోతోందని అన్నారు.

## ఆదర్శ పాఠశాల తనిఖీ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను స్టేట్ జాయింట్ డైరక్టర్ సరోజిని దేవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మోడల్‌స్కూల్స్ సందర్శనలో భాగంగా జాఫర్‌గడ్ మోడల్ స్కూల్‌ని జేడీ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్, ఎంఈవో మంజరితో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు 2024/25 విద్యాసంవత్సరంలో విద్యార్థుల అభివృద్ధికి పాఠశాల అవలంబిస్తున్న ప్రణాళికల గురించి వివరించడం జరిగింది. ఉచిత పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, పాఠశాల పరిశుభ్రత వంటి పలు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల బోధన ప్రణాళికలు, లెసన్ ప్లాన్స్, టీచింగ్ డైరీస్, వార్షిక ప్రణాళికలు, ఎఫ్ఏ పరీక్షల నిర్వహణ వంటి అంశాలపై చర్చించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేయడం జరిగింది. జఫర్‌గడ్ మోడల్ స్కూల్ పనివిధానాన్ని అభినందించి ఇంకా మెరుగ్గా తీర్చిదిద్దాలని కోరారు. ప్రిన్సిపల్ డి శ్రీకాంత్, ఉపాధ్యాయ బృందం,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్‌కు వినతి

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, మోడల్ స్కూళ్లల్లో, కేజీబీవీ పాఠశాలల్లో ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని, స్కావెంజర్స్ నియామకం చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదులో భాగంగా గురువారం వివిధ పాఠశాలలను సందర్శించి సమస్యలపై వారు మాట్లాడుతూ ఇప్పటికే బకాయి పడ్డ 5 విడుదల కరువు భత్యాన్ని ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని, పీఆర్సీ వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి కృష్ణ, మండల అధ్యక్షులు భాస్కర్, నర్సింహులు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## 13 నుంచి దూరవిద్య సైన్స్ కోర్సుల తరగతులు

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం అందిస్తున్న పీజీ ఎమ్మెస్సీ, బాటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్ కోర్సుల ప్రథమ సెమిస్టర్ 2023.24 విద్యార్థుల కాంటాక్ట్ తరగతులు ఈనెల 13 నుంచి ప్రారంభమవుతున్నట్లు కాకతీయ విశ్వ విద్యాలయం దూర విద్యా కేంద్రం సంచాలకుడు ఆచార్య వల్లూరి రామచంద్రం, సహాయ సంచాలకుడు డాక్టర్ బట్టి వెంకట గోపినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13న జంతు శాస్త్రం విభాగం సెమినార్ హాల్‌లో ప్రారంభ సమావేశం ఉంటుందన్నారు. సమావేశం అనంతరం విశ్వవిద్యాలయంలోని ఆయా విభాగాల్లో తరగతులు ఉంటాయన్నారు. విద్యార్థులు ఈ అవకాశం వినియోగించుకొని తరగతులకు తప్పనిసరి హాజరుకావాలని ఆచార్య వల్లూరి రామచంద్రం, డాక్టర్ బట్టి వెంకట గోపినాథ్ తెలిపారు.

## శ్రీగట్టుమల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం /వేలేరు :** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామశివారులో కాకతీయులకాలంలో ఏర్పడిన శ్రీగట్టుమల్లికార్జునస్వామి దేవాలయంలో మాజీజడ్‌పిటిసి చాడ సరిత విజేందర్‌రెడ్డి గురువారం జనగామ ఎంఎల్‌ఏ పల్ల రాజేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకల సంధర్భంగా ప్రత్యేకంగా బిల్వార్చన పూజలు అర్చకులు మహేష్‌శర్మ నిర్వహించారు అనంతరం వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్‌ఎస్‌మండలఅధ్యక్షుడు మరిజె నర్సింగారావు ఆద్వర్యంలో డిజెసౌండ్స్‌తో,కేక్ కట్ చేసి పండ్లు పంపిణీచేసి సోడశపల్లిలో ఎంఎల్‌ఏ పల్ల రాజేశ్వర్‌రెడ్డి నివాసంలో మండలంలోని మహిళాసంఘాల సభ్యులకు చీరెలు పంపిణీచేసి మాట్లాడారు.పల్ల రాజేశ్వర్‌రెడ్డి మారుమూల ప్రాంతంలో ఒకసాధారణ రైతుకుటుంబంలో జన్మించి ఉన్నత చదువులు చదివి విద్యాసంస్థలను ఏర్పరచి ఎంతోమందికి జీవనోపాధిని కల్పించడమేకాకుండా ఆపదలో ఉన్నాను అంటే ఆదుకునే వ్యక్తి అన్నారు. పల్ల రాజేశ్వర్‌రెడ్డి తను పుట్టి పెరిగిన ఊరికి,ప్రాంతానిక సేవలు చేయాలనే ఉద్దేశంతో వేలేరును మండలంగా ఏర్పాటు చేయడమేకాకుండా శాయిపేట నుండి వేలేరు వరకు డబుల్‌రోడ్డు నిర్మాణం,రైతులకు సాగునీరు,రైతులు పండించిన ధాన్యం నిల్వలకోసం గోదాముల న్మిణమేకాకుండా గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం,డ్రైనేజి కాల్వలను ఏర్పాటు చేయడంతో పాటు వారి ఇంటి ఇలవేల్పైన శ్రీగట్టుమల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధికి 50 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేశారన్నారు. ఆయన రాబోయేరోజులలో ఆయురారోగ్యాలతో ఉండి ఉన్నత స్థానంలో ఉండి వేలేరు మంలాన్ని మరింత అభివృద్ధి చేయడమేకాకుండా ఆయన సేవలు రాష్ట్రంలో కూడా విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీజడ్‌పిటిసి చాడ సరితవిజేందర్‌రెడ్డి,బిఆర్‌ఎస్ మండలఅధ్యక్షుడు మరిజె నర్సింగారావు,మాజీ ఎంపిటీసీలు బత్తుల జ్యోతి,ఇట్టబోయిన సంధ్యభూపతిరాజు, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కాయిత మాధవరెడ్డి, జాని, సురేష్, మహెందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల తనిఖీ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను స్టేట్ జాయింట్ డైరక్టర్ సరోజిని దేవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాఫర్‌గడ్‌మోడల్ స్కూల్‌ని జేడీ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్, ఎంఈవో మంజరితో కలిసి సందర్శించారు.ఉచిత పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, పాఠశాల పరిశుభ్రత వంటి పలు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల బోధన ప్రణాళికలు, లెసన్ ప్లాన్స్, టీచింగ్ డైరీస్ తెలుసుకున్నారు.

## కత్తితో యువకుడు దాడి.. దంపతులు మృతి



**ప్రజాపక్షం / చెన్నారావుపేట :** అర్థరాత్రి కుటుంబంపై కత్తితో యువకుడు దాడి చేసి భార్యభర్తలను హత్య చేసిన సంఘటన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని పదహారు చింతలతండాలో చోటు చేసుకుంది . గురువారం అర్థరాత్రి 2 గంటల సమయంలో ఓ యువకుడుకుటుంబంపై కత్తితో దాడి చేసిన ఘటనలో భార్యాభర్తలు బానోతు శ్రీనివాస్ (40) సుగుణ (35) దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. కూతురు దీపిక, కుమారుడు మదన్‌లాల్‌లపై కూడా కత్తితో దాడి చేయగా గాయాలతో తప్పించుకున్నారు.తండ వాసులు వారిద్దరిని హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.మహబుబాద్ జిల్లా గూడురు మండలం గుండెంగ గ్రామానికి మేకల నాగరాజ్ (బన్నీ) అనే యువకుడు ఈ ఘాతునికి పాల్పడినట్లు తండవాసులు చెబుతున్నారు.దీపికతోప్రేమ వ్యవహారమే కారణమని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్‌కుమార్ దర్యాప్తు చేస్తున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం దీపిక నాగరాజ్ గత ఏడాది క్రితం ప్రేమించి వివాహంచేసుకున్నారు. మీ అమ్మాయిని చూడాలని అనిపిస్తే మా ఇంటికి వచ్చి చూడాలని నాగరాజ్ చెప్పినట్లు ప్రచారం సాగింది. చాలాకాలం తర్వాత అమ్మాయిని తల్లి సుగుణ తెచ్చి తమ ఇంటి వద్దనే ఉంచుకుంది. నాగరాజ్ వచ్చి రమ్మని పిలిచినా దీపిక రాననడంతో కోపంతో పగ పెంచుకున్న నాగరాజ్ కుటుంబాన్ని అంతమొందించాలనే లక్ష్యంతో నాటి నుండి వేచిచూసినట్లు గ్రామంలో చర్చకొనసాగుతుంది. దీపిక దూరం కావడానికి తల్లి సుగుణమ్మ కారణమని వేట కొడవలి కత్తితో ముందుగా తల్లిపై దాడి చేసి గాయపర్చగా భర్త శ్రీనివాస్ మధ్యలో వెళ్లగా ఇద్దరిని కత్తితో పొడిచాడు. దీపిక,మదన్‌లాల్ అడ్డుపడగా వారిని సైతం కత్తితోగాయపరిచినట్లుగ్రామస్తులు చెబుతున్నారు. పదహారుచింతల్‌తండలో విషాదం అలుముకుంది.

### నిందితున్నిఅరెస్టు చేయాలి

తల్వార్ దాడిలో హత్యకు గురైన బానోతు శ్రీనివాస్, సుగునమ్మ మృతి కారకులైన బాద్యున్ని వెంటనే అరెస్టు చేయ్యాలని నర్సంపేట మాజీ ఎంఎల్‌ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలను పరమర్శించారు. హనుమకొండ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దీపిక, మదన్‌లాల్‌ను పరామర్శించారు.

## 24న భారత నాస్తిక సమాజం మహాసభలు



**ప్రజాపక్షం/హన్మకొండ :** ఈ నెల 24న హన్మకొండలోని వడ్డెపల్లిలో గల పీఆర్ రెడ్డి భవన్‌లో డాక్టర్ జయగోపాల్ ప్రాంగణంలో భారత నాస్తిక సమాజం మూడవ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా ఓబీసీ జేఏసి చైర్మన్ సాయిని నరేందర్, భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పులేటి నరేష్ తెలిపారు. గురువారం భారత నాస్తిక సమాజం మూడవ మహాసభల వాల్ పోస్టర్లను హన్మకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని కుల, మత, మూఢ నమ్మకాల నిర్మూలన కోసం కృషి చేస్తున్న భారత నాస్తిక సమాజం గత 52 సంవత్సరాలుగా ప్రజలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌తో పటు దేశంలోని పలు రాష్ట్రాలలో కూడా పాలక పక్షాలు అనుసరిస్తున్న మత మూఢ విశ్వాశాల పట్ల భారత నాస్తిక సమాజం ఎప్పటికప్పుడు ఎండగడుతూ వస్తున్నదని అన్నారు. అంతర్జాతీయ బ్రేవో మైండ్ అవార్డు గ్రహీత జయగోపాల్ ఆలోచనలలోంచి పుట్టిన భారత నాస్తిక సమాజం గడిచిన ఐదు దశాబ్దాలు పూర్తి చేసుకున్నదని తెలిపారు. హన్మకొండలో జరుగుతున్న భారత నాస్తిక సమాజం మూడవ మహాసభలను విజయవంతం చేణాలని విద్యారుదలు, యువకులు, మేధావులు తరలిరావాలని వరు కోరారు.సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ సమన్వయకులు చార్వాక, భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య, ఆల్ ఇండియా ఓబీసీ జేఏసి వైస్ చైర్మన్ పటేల్ వనజ,రాష్ట్ర కమిటి సభ్యులు గుత్తికొండ చక్రధర్, బీసీ సంఘం నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, హన్మకొం జేఏసి అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతి కుమార్, న్యాయవాదులు కూనూరు రంజిత్ గౌడ్,జేజే స్వామి, సుందర్ రామ్,నాయకులు పాల్గొన్నారు.

## సమయపాలన తప్పనిసరిగా పాటిద్దాం

### కెయు రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి



**ప్రజాపక్షం/హన్మకొండటౌన్:** కేయూలో విధులు నిర్వహిస్తున్న ప్రతీ ఒక్కరూ సమయ పాలన పాటించి పని సంస్కృతిని పెంపొందించడం మీ బాద్యత అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి అన్నారు. విశ్వ విద్యాలయ కమిటీ హాలులో అడ్మినిస్ట్రేటివ్ అధికారులు, సూపరింటెండెంట్‌లతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఖచ్చితమైన పనివేళలు, సమయ పాలన తప్పనిసరి అన్నారు. ఉద్యోగుల హాజరు విషయంలో కఠినంగా ఉంటామన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగుల సంఖ్య తగ్గిందన్నారు. ఆరోగ్యకరమైన పోటీని పెంపొందిస్తామన్నారు. విద్యార్థులకు రావల్సిన స్కాలర్ షిప్‌ల ఆలస్యం వల్ల కళాశాలపై అదనపు భారం పడుతుందన్నారు. నూతనంగా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు యూనివర్సిటీ నిర్వహణపై అవగాహన కల్పించాలన్నారు. రెగ్యులర్‌గా ఇలాంటి మీటింగ్‌లు నిర్వహిస్తామన్నారు. అడ్మిస్ట్రేషన్ ప్రొసీజర్లు, అకౌంట్స్, ఆడిట్, కంప్యూటర్, ఆంగ్ల భాషపై శిక్షణ కల్పిస్తామన్నారు. పవర్ పాయింట్ ప్రెసెంట్ ద్వారా నూతన అంశాలు తెలియచేశారు. నూతనంగా పదోన్నతి పొందిన సూపరింటెండెంట్లు కృష్ణమూర్తి, ప్రతాప్, సదాశివుడులను అభినందించారు. ఈ సమావేశంలో సహాయ రిజిస్ట్రార్లు, లైబ్రరీ అసిస్టెంట్లు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్నా కనికరం చూపని కన్నకొడుకు..

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని పీచర గ్రామానికి చెందిన ఎలబాక చంద్రకళ గతకొంతకాలంగా డయాలసీస్‌తో బాధపడుతూ చికిత్సకు వారానికి దాదాపుగా మూడు వేలరూపాయలు అవుతున్నాయని భర్త వెంకటస్వామి ఆవేధనచెందారు. తాను కట్టించిన ఇంటినుండి నుండి తనను చిన్నకుమారుడు గెంటివేశాడని వెంకటస్వామి వాపోయారు. కులపెద్దల వల్ల పెద్దకుమారుడు ఇల్లు కొనిచ్చాడన్నారు. తనకు ఉన్న భూమిని ఇరువురు కుమారులకు పంచి ఇచ్చానని, మిగతాది తన పేరు మీద 30 గుంటల భూమి ఉంచుకున్నానని, దాన్ని కూడా అమ్మి తన భార్యకు చికిత్స చేయిస్తున్నానని వివరించారు. ఈ విషయాలు చెప్పినా చిన్న కుమారుడు పట్టించుకోడం లేదన్నారు. ఇబ్బంది పెడుతున్నాడన్నారు. పెద్ద మనుషులు చెప్పినా పట్టించుకోడం లేదన్నారు. పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ప్రయోజనం ఉండడం లేదన్నారు. ఇదిలా ఉండగా వేలేరు ఎసై హరిత వివరాల ప్రకారం ఎలబాక వెంకటస్వామికి సంబందించింది కుటుంబ తగాదా అని, సివిల్‌కు సంబందించినదని, కలెక్టర్‌ను సంప్రందించాలని చెప్పానన్నారు.

## సాంకేతిక లోపంతో నిలిచిన రిజిస్ట్రేషన్లు




**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** హన్మకొండ 6వ డివిజన్‌లోని వడ్డెరపల్లి శివాలయం వద్ద ఉన్న జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సాంకేతిక లోపంతో కంప్యూటర్లు మొరాయించాయని, రిజిస్ట్రేషన్‌లు జరుగలేదని సబ్ రిజిస్ట్రార్లు ఎండి అమ్జద్, రవి తెలిపారు. గురువారం 120 దరఖాస్తులు రాగా అందులో ఒక్కటి కూడా రిజిస్ట్రేషన్ కాలేదని వారు తెలిపారు. ప్రజలకు కలిగిన అసౌకర్యాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు.జిల్లాలోని ప్రజలు సహకరించాలన్నారు. శుక్రవారం నుంచి యదావిధిగా రిజిస్ట్రేషన్లు కొనసాగుతాయని వారు తెలిపారు.

## పెన్షనర్ల సమస్యలు పట్టవా?

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీఎస్‌జీఆర్‌ఈఏ రాష్ట్ర బాధ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌కి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లకు హాస్పిటల్స్‌లలో నగదు రహిత సేవలను అందించాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏ, డీఆర్ ప్రకటించాలని, ఐఎఫ్‌ఎంఐఎస్‌ను రద్దు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా బాధ్యులు మహేందర్‌రెడ్డి, హరిబాబు, మాఈ రాష్ట్ర బాధ్యులు యాదవరెడ్డి, బిక్షపతి, బాలయ్య, మండల బాధ్యులు జగదీశ్వర చారి, విజయకుమార్, బి శంకరయ్య, కార్యవర్గ సభ్యులు జబ్బార్, ఉమాదేవి, స్నేహలత, సీతారాములు, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## స్కావెంజర్స్‌ను నియమించండి



**ప్రజాపక్షం/ లింగాలఘణపురం:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, మోడల్ స్కూళ్లల్లో, కేజీబీవీ పాఠశాలల్లో ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని, స్కావెంజర్స్ నియామకం చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదులో భాగంగా గురువారం వివిధ పాఠశాలలను సందర్శించి సమస్యలపై వారు మాట్లాడుతూ ఇప్పటికే బకాయి పడ్డ 5 విడుదల కరువు భత్యాన్ని ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని, పీఆర్సీ వెంటనే అమలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యాశాఖలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. జిల్లా కార్యదర్శి కృష్ణ, మండల అధ్యక్షులు భాస్కర్, నర్సింహులు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఒసి అందజేత

ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండలం శబాష్‌పల్లి గ్రామానికి చెందిన అయ్యగారి సునీత గుండె ఆపరేషన్ నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరు అయిన రూ. 2లక్షల50వేల చెక్కును గురువారం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజక వర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతులమీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులి మామిడి నవీన్‌గుప్తా, చింతల కరుణాకర్‌రెడ్డి, బండారి గంగాధర్, వారాల గణేశ్, ప్రశాంత్, నగేశ్, అయ్యగారి నర్సింలు, అయ్యగారి యాదగిరి, జోడు సత్యనారాయణ, వినోద్, పానగారి వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

ప్రజాపక్షం/వెల్దుర్తి: నమ్మదగిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై గురువారం టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేశారు. వెల్దుర్తి మండల పరిధిలోని యశ్వంతరావుపేట గ్రామ సమీపంలో ఉన్న అడవీ ప్రాంతంలో పేకాట అడుతున్న రాయుళ్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి పది మందిని పట్టుకున్నని వారి నుండి రూ. 14వేల 200 నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్దుర్తి ఎస్ఐ నవతగౌడ్‌తెలిపారు. ఎక్కడైన పేకాట అడుతున్నట్లు ఎవరికైన సమాచారం తెలిస్తే పోలీసులకు తెలపలని వారిపేర్లను గొప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన నిర్మాల జగ్గారెడ్డి

ప్రజాపక్షం/కొండాపూర్ : టీజీఐఐసి చైర్మన్ పదవికి నియమితురాలైనా సంగారెడ్డి డీసీసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి గురువారం నాడు డీసీసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి హైదరాబాద్‌లోని బషీరాబాద్ టీజీఐఐసి కార్యాలయంలో ప్రముఖ వేద పండితుల పూజ కార్యక్రమాల మధ్యన టీజీఐఐసి చైర్మెన్ పదవి భాధ్యతలను స్వీకరించారు.

## అనంతసాగర్‌లో బోనాలు

ప్రజాపక్షం/కొండాపూర్: అనంతసాగర్ బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గురువారం నాడు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దుర్గాభవాని జాతరను చూస్తే తనకు చిన్నతనంలో జాతర ఉత్సవాలను చూసినంత ఆనందంకలిగిందని దుర్గ మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. గురువారం కొండాపూర్ మండల పరిధిలో ని అనంతసాగర్ లో దుర్గాభవాని జాతర ఉత్సవాల్లో మాజీ ఉప సర్పంచ్ ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కలిసి నృత్యాలు చేశారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు విటల్,ప్రధాన కార్యదర్శి, గోవర్దన్ రెడ్డి సిడిసి మాజీ చైర్మేన్ బుచ్చిరెడ్డి అదే విధంగా కాంగ్రెస్ నాయకులు గుడురాజ్ మరి కొంత మందిసైతం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

## పెరిక సంఘం యూత్ అధ్యక్షునిగా సాంబశివుడు

ప్రజాపక్షం/చిట్యాల: మండలంలోని గోపాలపురం గ్రామంలో గురువారం పెరిక సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామ్ నగేష్,పెరిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నీలం మహేందర్ ఆధ్వర్యంలో పెరిక సంఘం యూత్ నూతన అధ్యక్షుడిగా గోవింద సాంబశివుడు కార్యదర్శిగా కటకం హరీష్ లను యూత్ సభ్యులు 120 మంది కలిసి అందరి సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ నమ్మకంతోఎన్నుకున్న మండల రాష్ట్ర గ్రామ పెరిక సంఘం కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# జనాభా నియంత్రణపై ప్రత్యేక దృష్టి



ప్రజాపక్షం/జఫర్‌గడ్: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్‌ను ఎంఎన్‌వో పర్వేజ్, జెడ్పీహెచ్ఎస్ జఫర్‌గడ్ కాంప్లెక్ హెచ్ఎం జి పద్మ, హిమ్మత్‌నగర్ హెచ్ఎం మంగు జయప్రకాశ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగింది. పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్‌కు ఉన్నత పాఠశాల నుండి 12 మంది హాజరుకాగా, కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులలో కమిటీ న్యాయనిర్ణేతల ఆధ్వర్యంలో విజేతలను ఎంపిక చేశారు. కూనూరు జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన టి కెజియాకు మొదటి బహుమతి, తిమ్మంపేట జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఎం సృజనకు ద్వితీయ బహుమతిలను పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు పుట్ట స్వామి, ఎం బాబు, పీటీఐలు సీహెచ్ అనిల్, హరి, ప్రసాద్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి : ప్రపంచ జనాబా నియంత్రణ కార్యక్రమములో భాగంగా ప్రపంచ జనాబా దినోత్సవము ర్యాలీని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం నుండి బయలు దేరి జిల్లా ఆసుపత్రి కి చేరుకున్నది. సంగారెడ్డి జల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ జనాబా గణనీయంగా పెరుగుతుందన్నారు. ఈ విధంగా పెరగడం వల్ల మౌళిక వసతులు కొరవడి ప్రజా జీవనం స్థంభించి పోతుందన్నారు. విద్య ,వైద్యం ఉపాది ఆహారం ,జీవనం మొదలగు అవసరాలకు పోటీ పెరిగి సమాజం అసమానతలు ఏర్పడతాయన్నారు. భవిష్యత్తు తరాలకు ప్రమాదమన్నారు. అనంతరం స్థానిక డిఎం. అండ్ హెచ్ఓ కార్యలయం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ జి.గాయత్రీదేవి మాట్లాడుతూ జిల్లాలోని స్థూల ప్రత్యుత్పత్తి రేటు 1: 9 ఉందన్నారు. అది జాతీయ సగటులోపోలిస్తేచాల తక్కువన్నారు. సంగారెడ్డి జిల్లాలో జనభా స్ధిరీకరణ ధశ కొనసాగుతుందన్నారు. ఇందుకు సంబందించి తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్దతులపై అవగాహన కల్పించి వాటిని వడే విధంగా క్షేత్ర స్థాయిలో ఆశాకార్యకర్త ద్వారా ఆరోగ్య సిబ్బంది ద్వారా ప్రేరణ కలిగిస్తుందన్నారు. గత ఆర్ధిక సంవత్సరం 2226 మంది ట్యుబె క్రియ 95 మందికి డిపిఎల్ ట్యాబెల్టు, 1406 ప్రైవేటు ఆసుపత్రి ట్యాబెక్రియ 2464 మందికి కాపర్ టీ. 8 మంది పురుషులు ఎన్ఎస్‌వి ఆపరేషన్ చేయించుకొని లబ్ది పోందారన్నారు. అంతర్ ఇంజక్షన్ ను 701 మంది తీసుకొని పాటిస్తున్నారన్నారు. కుటుంబ నియంత్రణలో సేవలందిచిన డాక్టర్‌కు అరోగ్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు కుటుంబ నియంత్రణ పాటించిన లబ్దిదారులకు అవార్డులు రివార్డులు అందించారు. వారి సేవలను కొనియాడారు. స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ కర్త డాక్టర్ సంగారెడ్డి, డాక్టర్ శంశాక్ దేశ్‌పాండే, డాక్టర్ రాజేశ్వరి డాక్టర్ నాగనిర్మల స్టాటికల్ అధికారి శ్రీనివాస్ బాజ్పా, మీడియా అధికారి ప్రసాద్ వీర్‌కుమార్, శ్రీకాసుదాకర్, రవి, శ్రీనివాస్ ఇందరాబాయిలు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి : జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో శానిటేషన్ పరిస్థితిపై జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం క్యాంపు కార్యాలయంలో మునిసిపల్ కమిషనర్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణం లోని బైపాస్ రోడ్డు ప్రదాన కూడల ల్లోచర్చి సమీపంలోని వార్డులలో ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకు పోవడంపై కలెక్టర్ మున్సిపల్ కమీషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి పట్టణంలో శానిటేషన్ పరిస్థితిఅస్తవ్యస్తంగాతయారైందన్నారు. మున్సిపల్ కమీషనర్ ఉదయమే వార్డులోపర్యటించాలన్నారు. వార్డులో పర్యటించి ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకోవాలన్నారు. తాగు నీటి సమస్యలు పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలన్నారు. పారిశుధ్య ఆటోలు పట్టణంలోని అన్ని వార్డులు కవర్ చేయాలన్నారు. ఎవరైనా రోడ్లపై చెత్త వేస్తే జరిమానా విధించాలని అధికారులను అదేశించారు. ఇంటింటికి తిరిగి చెత్త సేకరించాలి చెత్తను ఆటోలో వేయకుండా రోడ్లపై వేసేవారిపై కఠినంగావ్యవహరించాలన్నారు. చికెన్ సెంటర్లు వేస్టేజీ ని రోడ్లపై పారేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

# ధైర్యసాహసాలతో మున్ముందుకు..

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి : జిల్లా పోలీస్ ట్రైనింగ్‌సెంటర్ ను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ గురువారం నాడు సందర్శించారు. బేసిక్ ట్రైనింగ్ లోభాగంగా జిల్లా పోలీసు ట్రైనింగ్‌సెంటర్‌లో శిక్షణ పొందుతున్న ట్రైనీ కానిస్టేబుల్స్‌తో మాట్లాడుతూ 9 నెలల బేసిక్ ట్రైనింగ్ మిమ్మల్ని మానసికంగా శారీరకంగా ధృడంగా చేస్తుందని , సర్వీసు మొత్తం ఆరోగ్యంగా ఉండటానికి దోహద పడుతుందన్నారు. ట్రైనీ కానిస్టేబుల్స్ అందరు ఇన్స్‌పెక్టర్స్ చెప్పిన లా క్లాస్ లను శ్రద్దగా విని గ్రౌండ్ నందు బాగా ప్రాక్టీస్ చేయాలని సూచించారు. ఈ ట్రైనింగ్ ద్వారా డైలీ విధులతో ఎదురయ్యే సమస్యలను ఏ విధంగా అధిగమించాలని అత్యవసర విపత్కర సమయాలలో సైతం ఏ విధంగా నలబడలనే ధైర్యసాహసాలను మనలో నింపుతుందన్నారు. ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి చేసి ఫైనల్ పరీక్షలలో ఉత్తీర్ణత పొంది మీ జిల్లాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి జిల్లా రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం డి.టీ.సి ప్రిన్సిపాల్ డ్రిల్ లా క్లాస్ ఇన్స్పెక్టర్స్‌తో మాట్లాడుతూ ట్రైనీ కానిస్టేబుల్స్ కు నాణ్యమైన శిక్షణను అందించాలని రోజు గేమ్స్ నందు అందరు పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. అనంతరం ట్రైనీ కానిస్టేబుల్స్ తో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డిటిసి ప్రిన్సిపాల్ అదనపు ఎస్పీ ఎ సంజీవరావు, వైస్ ప్రిన్సిపాల్ డిఎస్పీ రమేష్, చీఫ్ డ్రిల్ ఇన్స్పెక్టర్ ఆర్ ఐ శ్రీనివాస్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లాకు అభినందనలు

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: జనగామ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. క్యాంప్ కార్యాలయంతోపాటునియోజకవర్గంలోని పలు మండలాలు, గ్రామాల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వయించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముందుగా కొమురవెల్లి మల్లన్నను దర్శించుకొని పూజలు చేసి మొక్కులు చెల్లించారు. కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం చేర్యాలకు చేరుకొని స్థానిక కార్యాలయంలో నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. అక్కడి నుండి జనగామకు చేరుకొని క్యాంప్ కార్యాలయంలోకేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లి అక్కడ ఆయనను కలిసిఆశీస్సులుతీసుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ బాల్నె సిద్దిలింగం, పట్టణ అధ్యక్షులు తాళ్ల సురేష్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, మారబోయిన పాండు, కందుకూరి ప్రభాకర్, సందీప్‌తో పాటు పలువురు సత్కరించారు.

## డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తాం

ప్రజాపక్షం/పాలకుర్తి: పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లోని పలు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేసినప్పటికి వారికి పట్టాలివ్వలేదని వెంటనే అందరికి పట్టాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ మూడు మండలాల్లో 381 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని లబ్ధిదారుల ఎంపిక సైతం జరిగిందని అయితే పట్టాలు ఇవ్వలేదని వెంటనే అధికారులు అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న, అధికారులు నాగేందర్‌రావు, జీవన్‌కుమార్, తహశీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సేవా దృక్పథాన్ని అలవరచుకోవాలి

ప్రజాపక్షం/రఘునాథపల్లి: ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవరుచుకోవాలని జనగామ రూరల్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి చుట్టూ పిచ్చిమొక్కలు ఉండడం, అదేవిధంగా జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులు ఆట స్థలం ఎగుడు దిగుడుగా ఉండడంతో చలించిన సీఐ శ్రీనివాస్ యాదవ్ తన సొంత ఖర్చులతో హైస్కూల్‌లో మొరం పోయించడంతో పాటు విద్యార్థులు ఆడుకునే విధంగా ఆట స్థలాన్ని తీర్చిదిద్దేందుకై చర్యలు చేపట్టారు. అదేవిధంగా ఆసుపత్రిలో మొలిచిన పిచ్చిమొక్కలను తొలగించేవిధంగా చర్యలు చేపట్టారు. సీఐ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను తల్లిదండ్రులు చదివించాలని కోరారు. అలాగే ప్రతి ఒక్కరు సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఆయన అన్నారు.

## పశువులను దొంగలించారు

ప్రజాపక్షం/రఘునాథపల్లి: గుర్తు తెలియని వ్యక్తులు పశువులను అపహరించిన సంఘటన మండలంలోని టోల్‌గేట్ సమీపంలో గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. మండలంలోని కోమల్ల గ్రామానికి చెందిన బాధితుడు రాములు తన పశువులను టోల్‌గేట్ సమీపంలోని తన వ్యవసాయ క్షేత్రంలో హైవేకి ఆనుకుని ఉన్న కొట్టంలో ఆవు, లేగదూడను కట్టేసి ఇంటికి వెళ్లాడు. గురువారం ఉదయం తెల్లవారు జామున పశువులను విప్పేందుకు రాములు కొట్టం వద్దకు వెళ్లగా పశువులు కనిపించకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులు పశువులను దొంగలించినట్లు గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు. పశువులు అపహరణకు గురి కావడంతో రూ.1లక్ష నష్టం జరిగిందని అధికారులు స్పందించి తనను ఆదుకోవాలని కోరారు.

## వాచ్‌మెన్, స్వీపర్ పోస్టులకు దరఖాస్తు

ప్రజాపక్షం/తరిగొప్పుల: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో వాచ్‌మెన్, స్వీపర్ పోస్టులకు కాంట్రాక్ట్ పద్దతిలో తీసుకునేందుకు ధరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ రజిత ఒక ప్రకటనలో తెలిపారు. వాచ్‌మెన్‌కు విద్యార్హత 10వతరగతి ఉండాలని, స్వీపర్‌కు 7వ తరగతి ఉత్తీర్ణత ఉండాలని, వేతనం రూ.9,750 ఉంటుందన్నారు. అర్హులైన మండలానికి చెందిన మహిళ అభ్యర్థులు ఈనెల 13వ తేదీ సాయంత్రం 4గంటలలోపు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. వివరాలకు 97018 92112 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఘనంగా పల్లా జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/రఘునాథపల్లి: జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం యశ్వంతాపూర్ వద్ద గల బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రఘునాథపల్లి మండల అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కేక్ కట్ చేసిన అనంతరం పల్లాను శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుందూరు ప్రభాకర్, గూడ కిరణ్, గెని శ్రీనివాస్, ఇమ్మడిశెట్టి రఘురామ్, కదారి సురేష్, శ్రీకాంత్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావును కలిసిన సంతోష్ గుప్త

**ప్రజాపక్షం/గజ్వేల్:** టిఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు, ఐవిఎఫ్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సంతోష్ గుప్తా తన జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సంతోష్ గుప్తను శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించారు. నాయకులు ఆరిఫ్, వినయ్ రెడ్డి, బిక్షపతి గుప్త, సంపత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన చైర్మన్లకు అభినందన

**ప్రజాపక్షం/గజ్వేల్:**ప్రభుత్వంలో కార్పొరేషన్ చైర్మన్లుగా గురువారం బాధ్యతలు స్వీకరించిన నిర్మల జగ్గారెడ్డి, నూర్తి శ్రీకాంత్‌గౌడ్‌లకు సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గజ్వేల్ నియోజకవర్గం చెందిన నాయకులు నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మొనగారి రాజు, సమీర్, సర్దార్ ఖాన్, నక్క రాములు గౌడ్, బాగనొల్ల మోహన్, అజ్గర్, రాజు గౌడ్, రమేష్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, ఆంజద్, సందీప్ రెడ్డి తదితరులు వారికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలి

**ప్రజాపక్షం/కొల్చారం:** మండల ప్రత్యేక అధికారి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఏటిగడ్డ మాందాపూర్, వెంకటాపూర్ గ్రామ పంచాయతీ నందు వన మహోత్సవంలో బాగంగా మొక్కలు నాటి నీరు పోశారు. ప్రత్యేక అధికారి రాధా కిషన్ మాట్లాడుతూ, మానవ మనుగడ, సర్వజీవుల జీవనానికి వృక్ష సంపద వల్లే సాధ్యమని అందుకే అంటారు వృక్షో రక్షతి రక్షితః మనం నేడు నాటిన మొక్కలే భవిష్యత్తులో మహా వృక్షాలై మనను కాపాడతాయని అన్నారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని నాటిన మొక్కలను సంరక్షించడం వల్ల పర్యావరణాన్నికాపాడడమే కాకుండా సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని, స్వచ్ఛమైన ఆమ్లజని పొందుతామన్నారు. ఎంపీడీవో నర్సింహులు, ఎంఈఓ నీలకంఠం, ఏపీవో మహిపాల్‌రెడ్డి, పంచాయతీకార్యదర్శులుసంధ్య, అంజుమున్నిసా బేగం, ఫీల్డ్ అసిస్టెంట్లు లక్ష్మి, దుర్గయ్య, ఉపాధి హామీ కూలీలు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యవర్తులను నమ్మొద్దు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:**సదరం క్యాంపులో మధ్యవర్తులు నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ నరసింహస్వామి అన్నారు. వరంగల్ జిల్లాలోని అన్ని మండలాలు మూడు మున్సిపాలిటీలకు చెంది ఉన్న దివ్యాంగులకు నిర్దేశించిన సదరం క్యాంప్ జులై కు సంబందించి, వర్ధన్నపేట ప్రభుత్వ దవాఖానా నందు శుక్రవారం జరుగు సదరంక్యాంప్‌జరుగనున్నట్లువర్ధన్నపేట ప్రభుత్వా ఆసుపత్రి సూపరిండెంట్ నరసింహ స్వామి గురువారం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ శారీరక (ఆర్థో) విభాగంనకు, మానసిక వికలా గులకు, సంబంధించిన వారికి సదరం స్లాట్ మీ సేవలో బుక్ చేసుకున్నవారు వర్ధన్నపేట ప్రభుత్వ దవాఖానలోఉదయం 9:30 గంటలకు హాజరుకావలన్నారు. నిర్దేశించిన షెడ్యులు ప్రకారం స్లాట్ బుక్ చేసుకున్న వారికి మాతమే పై తేదీలో, సదరం క్యాంప్ నిర్వహించబడును అని తెలిపారు.మీసేవలోస్లాట్‌బుక్ చేసుకున్న దివ్యంగులందరు వారికి నిర్ధారించిన తేదిలో తప్పకుండ వికలాంగత్వ రిపోర్ట్ లను అనగా డాక్టర్ రిపోర్ట్ ఎక్స్‌రే రిపోర్ట్, మానసిక వికలామ్గాత్వంనకు సంబంధించిన వారైతే వారికి సంబంధించిన డాక్టర్ టెస్ట్ రిపోర్ట్, ఆధార్ కార్డు ఉండాలన్నారు.

# కెసిఆర్‌కు మిగిలేది సింగిల్ డిజిటే

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు మిగిలేది సింగిల్ డిజిట్ మాత్రమే అని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ అక్రమాలు, అవినీతి, అకృత్యాల మూలంగానే ఆ పార్టీకి చెందిన ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు కాంగ్రెస్ పార్టీలు చేరుతున్నారని వివరించారు. గురువారం జనగామలోని డిసిసి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమమం పేరుతో కేసీఆర్ దోచుకొని దాచుకున్నాడని, ఆయనకు తెలంగాణపై ప్రేమ ఉంటే 2010లోనే తెలంగాణ వచ్చేదన్నారు. ప్రజల్ని ఉద్యమకారుల్ని రెచ్చగొట్టడం, వదిలేయడం, దాని ద్వారా డబ్బు సంపాదించడమే ఆయన లక్ష్యంగా పెట్టుకున్నాడన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అదే పనిగా అందినంత దోచుకొని దాచుకున్నాడని, తెలంగాణ ఉద్యమమంలో లేని వారికి మంత్రి పదవులు ఇచ్చాడన్నారు. తెలంగాణ కోసం జరిగిన పోరాటంలో కేసీఆర్, కవిత ఉన్నారా అని ప్రశ్నించాడు. ఉద్యమకారులను విస్మరించిన కేసీఆర్‌కు తగిన గుణపాఠం జరుగుతుందని, ఆ పార్టీ నుండి అనేక మంది కాంగ్రెస్ ప్రజాపాలన చేసి చేరుతున్నారన్నారు. తెలంగాణ ఉద్యమమం సందర్భంగా కేసీఆర్ తనతోనే స్వయంగా చెప్పాడని, ప్రత్యేక రాష్ట్రం ఎవరి కావాలి, ఉద్యమమం పేరుతో డబ్బుసంపాదించాలనేవారన్నారు.కేసీఆర్‌అహంకారం,బంధుప్రీతి చూసి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లోనే కాకుండా పార్లమెంట్ ఎన్నికల్లోనూ బుద్ధిచెప్పినా కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుకు బుద్ధిరావడం లేదన్నారు.

## ముదిరాజ్ అభయహస్తం హామీలు నెరవేర్చండి



**ప్రజాపక్షం/గజ్వేల్:** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముదిరాజ్ లకు ప్రకటించిన అభయహస్తం హామీలను సీఎం రేవంత్ రెడ్డి వెంటనే అమలు చేయాలని, ఇందు కోసం ఈనెల 15వ తేదీ నుండి తహసిల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేస్తున్నట్లు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ లో ముదిరాజ్ మహాసభ కరపత్రాలు ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ముదిరాజులను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయగా, ప్రతి ఏటా రూ 1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరారు. అలాగే ముదిరాజులను బిసి డి నుండి బిసిఏ కు మార్చుతూ రిజర్వేషన్ అమలు చేయాలని, జీవో నెంబర్ 6 ప్రకారం చెరువులు, కుంటల్లో చేపలు పట్టేందుకు హక్కులు కల్పించాలని, మత్స్యకారుల బోర్డు ఏర్పాటు చేసి ముదిరాజులనే చైర్మన్ గా నియమించాలని,మత్స్యకోఆపరేటివ్ ఫడరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్, పాలకమండలిని ప్రకటించాలని, 50 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్ వర్తింపజేయాలని, ముదిరాజ్ పిల్లల కోసం ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేయాలని, కోకాపేటలో నిర్మిస్తున్న భవనానికి రూ 10 కోట్ల అదనపు నిధులు కేటాయించాలని, చేప పిల్లల పంపిణీ 100 షాటం చేపట్టాలని, లేని పక్షంలో ప్రభుత్వం చేప పిల్లలపై ఖర్చుపెట్టే నిధులను సొసైటీలకుఅందించాలని,రాజకీయంగాప్రోత్సహించే క్రమంలో మంత్రి పదవితో పాటు ముగ్గురు ఎమ్మెల్సీలు, రాజ్యసభలో ఒక్కరికి, కార్పొరేషన్ చైర్మన్లలో 10 శాతం వర్తింపజేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి బిక్షపతి ముదిరాజ్, ఆయా మండలాల అధ్యక్షులు, కొంటేమైన నర్సింలు, జీర రాజు, దాసరి నరేష్, జిన్న రాజు, రొట్టెల శ్రీనివాస్, పరుపుల భగవాన్, సత్యం, గుడారి గణేష్, సున్నం భాస్కర్, యామ ఉపేందర్, చింతల శేఖర్, చందు, కొండయ్య పాల్గొన్నారు.

## ఎఎస్ఐ ఉమారెడ్డిపై కఠిన చర్యలకు డిమాండ్

**ప్రజాపక్షం/నర్సాపూర్:** సిద్దిపేట కోర్టులో పనిచేసే న్యాయవాది రవీందర్ రెడ్డి పై చేయి చేసుకున్న ఎ ఎస్ఐ ఉమారెడ్డి పై కట్టిన చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా నరసాపూర్ ఫస్ట్ క్లాస్ మేస్త్ర కోర్టులో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో రవీందర్ రెడ్డి అనే న్యాయవాది బెల్ ఆర్డర్ తీసుకొని ఏఎస్ఐ ఉమారెడ్డి దగ్గరకు షూరిటీ పెట్టడానికి వెళ్ళగా న్యాయవాది రవీందర్ రెడ్డిపై ఏఎస్ఐ ఉమా రెడ్డి దురుసుగా ప్రవర్తించడమెగక, న్యాయవాదిపై చేయి చేసుకొని, అక్రమంగా కేసు బాణయించడని తెలిపారు. న్యాయవాదిపై కేసు పెట్టిన ఏ ఎస్ ఐ ఉమా రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని, అలాగే ఆయన పైన చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయవాది రవీందర్ రెడ్డి కి న్యాయం చేయాలని, లేనియెడల ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ బార్ కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ, మధు శ్రీ స్వరూప రాణి, రవి నాయక్ తదితరులుపాల్గొన్నారు.

## కబ్జాదారుల దౌర్జన్యం పట్టదేమి?

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం బిజిలీపూర్ గ్రామంలో పురాతన దేవాలయాలకు ఉన్న రహదారిని కబ్జాచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం తహశీల్దార్ కార్యాలయం ముందు బిజిలీపూర్ గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న దుర్గమ్మ, లింగమయ్య, మాతా పోచమ్మ దేవాలయాలకు వెళ్లే రహదారిని కొందరు రియల్ వ్యాపారులు సద్ది మాధవరెడ్డి, షేక్ ఖాజాపాషా, షేక్ చాంద్, షేక్ జహంగిర్‌లు దేవాలయాలకు వెళ్లే రహదారిని కబ్జా చేశారని తెలిపారు. గ్రామస్థులు ప్రశ్నిస్తే గన్‌తో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన చెందారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు. అనంతరం ఇంచార్జ్ తహశీల్దార్ షఫియోద్దిన్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా ఎస్పీకి, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామస్థులు షామిర్‌పేట ఆంజనేయులు, చిట్యాల పోచయ్య, తుమ్మల జయరాజు, కమ్మరి బ్రహ్మాచారి, గొల్ల కృష్ణ, గొల్ల ఆంజనేయులు, నీరుడి వీరయ్య, మహ్మద్ యూసుఫ్, కుక్కల ముత్యాలు, మహమ్మద్ ఫాజిల్, ఎండి ఇమ్రాన్, తుమ్మల ప్రభాకర్ ఉన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల పరిధిలోని లింగోజిగూడ గ్రామ ప్రాథమిక పాఠశాలలో గత 12 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ప్రదానోపాద్యాయులు రవికుమార్, ఉపాద్యాయులు సురేఖలు బదిలీపై వెళ్లగా వారిని గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అంకిత భావంతో కూడిన విద్య నేర్పబడుతుందన్నారు. పాటశాల విద్యాభివృద్ధికి చేసిన సేవలను పలువురు అబినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సంద్ర కవిత, ఆశావర్కర్ అంజలి, డాక్టర్ సుదర్శన్, ఎరుకలి



ఎల్లం, దొంతి శ్రీను, నర్సాగౌడ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఎన్నికల హామీలు ఏమయ్యాయి?

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భఃగా ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని టిఎస్‌యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు డిమాండ్ చేశారు. గురువారం జనగామ మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలు పాఠశాల్లో జరిగిన కార్యక్రమాల్లో చంద్రశేఖర్‌రావు మాట్లాడారు. ఎన్నికల ముందు సిపిఎస్ రద్దు, డిఎ బకాయిల చెల్లింపు, నూతన పిఆర్‌సి అమలుపై హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. ఏడాదిన్నరగా సాగుతున్న బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ సాజావుగా సాగిచడం రాష్ట్ర ప్రభుత్వ కృషిని అభినందిస్తున్నామన్నాను. అయితే బకాయి పడ్డ 5 విడతల కరువు బత్యాన్ని తక్షణమే ప్రకటించాలని, పీఆర్‌సి నివేదికను వెంటనే అమలు చేయాలని కోరారు. పెండింగ్ బిల్లులను తక్షణ చెల్లించాలని, జిపిఎస్ పార్ట్ ఫైనల్ ధరఖాస్తులను పరిశీలించి మంజూ చేయాలని, విద్యాశాఖలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. జిల్లా కార్యదర్శి సుధీర్‌రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యపై కలెక్టర్‌కు వినతి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** పెన్షనర్ల సమస్యల్ని పరిష్కరించాలని టిఎస్‌జిఆర్‌ఈఎ సంఘం జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేసింది. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, హరిబాబు మాట్లాడుతూ పెన్షనర్లకు అన్ని దవాఖానాలలో నగదు రహిత సేవలు అందించాలని, అవసరమైతే 1 శాతం కాంట్రిబూషన్ చేయడానికి తాము సిద్దంగా ఉన్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఎ, డిఆర్ ప్రకటించాలని, 15 సంవత్సరాల వరకు పెన్షన్ నుండి తగ్గిస్తున్న కమ్యూటేషన్ వాల్యూ 12 సంవత్సరాల వరకు తగ్గించాలని ఐఎఫ్ఎంఐఎస్ రద్దు చేయాలని, ఇతర సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. పెన్షనర్ల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ రిజ్వాన్‌బాష తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు యాదవ రెడ్డి, బిక్షపత్తి, బాలయ్య, జగదీశ్వర్‌చారి, వినయ్‌కుమార్, శంకరయ్య, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఉద్యోగులపై చిన్న చూపు ఎందుకు?

**ప్రజాపక్షం/నర్సాపూర్:** స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్నా దళిత ఉద్యోగులపై ప్రభుత్వం చిన్న చూస్తుందని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సంజీవయ్య అన్నారు. చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న ఉద్యోగులపై కించపరిచినట్టు వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు. నేటికీ దళితులపై జరుగుతున్న దౌర్జన్యాలు దాడులు అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టలేకపోతున్నాయని ఆయన అన్నారు. దళితులపై చిన్న చూపు చూసినట్లయితే దళితుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టవలసి వస్తుందని ఆయన అన్నారు. దళిత ఉద్యోగులకు సహకరించి వారిపై పెరుగుతున్న వివక్షలను అరికట్టాలని ఆయన అన్నారు. దళితులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శివ, నరేష్, బిక్షపతి తదితరులున్నారు.

## తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ వరంగల్ జిల్లా కమిటీ

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్(టీఎస్‌జేయూ) అఫిలియేటెడ్ నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు(ఎన్‌యూజేఐ) ఇండియా వరంగల్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక టీఎస్‌జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ ఆధ్వర్యంలో కరీమాబాద్ బొమ్మల గుడిలో సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారిలో వరంగల్ జిల్లా అధ్యక్షునిగా పోతరవేని రాజన్న, ప్రధాన కార్యదర్శిగా లింగబత్తిని కృష్ణ, ఉపాధ్యక్షులుగా కందికొండ గంగరాజు, శీలం రమేశ్, కోశాధికారిగా బత్తుల సత్యం, సహాయ కార్యదర్శులుగా ఈద శ్రీనాథ్, వల్లెపు భాగ్యరాజు, నాగపురి నాగరాజు, సహాయ కార్యదర్శిగా ఆవునూరి కుమారస్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా రావుల నరేశ్, పంచకం నర్సయ్య అడుప అశోక్, కార్యవర్గ సభ్యులుగా పారిజాతం సంతోష్‌కుమార్, గోనె కమలాకర్, నాగపురి అవినాష్, సుంకరి కల్యాణ్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఎన్‌యూజేఐ జాతీయ ఉపాధ్యక్షులుగా నారగోని పురుషోత్తం, టీఎస్‌జేయూ రాష్ట్ర అధ్యక్షుడు మేర్గ చంద్రమోహన్‌లకు నూతన కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

## మానవత్వం చాటిన ట్రాఫిక్ పోలీసులు

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామానికి చెందిన నర్సింలు (45) సిద్దిపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఫిట్స్ వచ్చి రోడ్డుపై పడిపోగా రక్త గాయాలయినాయి,అక్కడే విధులు నిర్వహిస్తున్న సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ గమనించి,వెంటనే సిబ్బంది సహాయంతో ఆటోలోప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అనంతరం అతని మొబైల్ ఫోన్‌తో కుటుంబ సభ్యులకు సమాచారం అందించి,వారు వచ్చిన తర్వాత అతన్ని వారికి అప్పగించి మానవత్వాన్ని చాటి చెప్పారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సరైన సమయంలో పోలీసులు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించినందుకు ట్రాఫిక్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందూర్ హెచ్ఒడి పాండురంగంకు డాక్టరేట్

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇందూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ ఇంగ్లిష్,ఇమానిటిసిస్ అండ్ సైన్స్‌కు హెచ్ఒడిగా పనిచేస్తున్న నర్మెట పాండురంగం డాక్టరేట్ పొందారు. ఆధ్యాత్మిక శాస్త్ర విభాగంలో ఎనలేని కృషి చేసినందుకు న్యూఢిల్లీలోని ఎర్రి జోన్ గ్లోబల్ యూనివర్సిటీ వారు పాండురంగంకు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఇతను పిరమిడ్ మాస్టర్,పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూవ్మెంట్ పత్రిజీ సుభాష్ శిష్యుడని తెలిపారు. డాక్టరేట్ పొందిన పాండురంగంను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విపి రాజు,వివిధ విభాగాల హెచ్ఒడిలు,ఫ్యాకల్టీ మరియు పిఆర్ఒ రఘులు అభినందించారు.

## ఆలయ నిర్మాణానికి రూ.50వేలు విరాళం

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: తిగుల్ గ్రామంలోని హనుమాన్ దేవాలయం నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉప్పల ప్రవీణ్‌కుమార్ గుప్తా రూ. 50వేలు విరాళం డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఆలయం నిర్మాణంలో తన వంతు సహకారంగా విరాళం అందజేసినట్లు పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, నాయకులు మహేందర్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, చౌదరికరుణాకర్, కుద్దుస్,వెంకట్ రెడ్డి, లోకేష్, మనోజ్, మహేష్, జనార్దన్‌రెడ్డి, బాలకృష్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నాకా బంది స్పెషల్ డ్రైవ్

### జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి : జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశానుసారంగా గురువారం నాడు ఉదయం 4 గంటలకు జిల్లా వ్యాప్తంగా ఏక కాలంలో నాకా బంది స్పెషల్ డ్రైవ్ నిర్వమించడం జరిగింది. ఎస్.హెచ్. ఓ లు తమ తమ పరిధిలో గల ప్రధాన రోడ్ల గుండా వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనికీ చేస్తూ జిల్లాలో గంజాయి వంటి ఏ ఇతర మాదకద్రవ్యాలు అక్రమ రవాణా జరగ కుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో గంజాయి పండించినా అక్రమ రవాణ చేసినా వెంటనే ఎస్ఎన్‌బిఏ ఫోన్ నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు.

## 65ఏళ్లు దాటిన వారిని విధుల్లోకి తీసుకోండి




ప్రజాపక్షం/ములుగుప్రతినిధి: 65 సంవత్సరాలు పైబడిన అంగన్‌వాడీ టీచర్లకు రూ.2లక్షలు, హెల్పర్‌కు ఒక లక్ష రూపాయలు జీతంలో సగం పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆరవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ సిఐటియూ కార్యదర్శి కె సమ్మక్క మాట్లాడుతూ సీతక్కను అంగన్‌వాడీలు వెళ్ళి కలిసి వినతిపత్రం ఇస్తే సీతక్క స్పందించి మీకు రెండు లక్షలు పెంచడానికి ఆర్థికశాఖ దగ్గర ఫైల్ అప్రూవల్ అవుతుందని ఆమె తెలిపారు. కానీ ఇప్పటికే అంగన్‌వాడీ ఆయాలకు బోన్ పరీక్షలు జరిపి, టీచర్స్, ఆయాలను సెంటర్‌కు రావొద్దని తాళాలు అప్పజెప్పాలని అంటున్నారు. దీనితో అందరూ ఆందోళన చెందుతున్నారు. కొత్త జీవో వచ్చే వరకు పాత జీవో ప్రకారం చేస్తున్న రిటైర్‌మెంట్ ప్రక్రియను ఆపాలని తాజాగా జూన్ 29న విడుదల చేసిన మెమో నెంబర్ 1334ను ఉపసంహరించుకొని 65 సంవత్సరాలు దాటిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేయాలన్నారు. అదే విధంగా జీతంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, సరిత, సూరమ్మ, వెంకటేశ్వరి, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## దంపతుల హత్యలో నిందితుడిపై చర్యలకు డిమాండ్



ప్రజాపక్షం / నర్సంపేట : వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని 16 చింతల్ తండాలో భార్యభర్తలను హత్య చేసి, పిల్లలపై హత్యాయత్నం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించి, ఆకుటుంబాన్ని న్యాయం చేయాలని మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు, తండావాసులు డిమాండ్‌చేశారు. నర్సంపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదుట సుమారు రెండు గంటలపాటు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు వాహనాలను దారిమళ్లించడంతో రాస్తారోకో చేస్తున్నవారు వరంగల్ రోడ్డుకు చేరుకొని రాస్తారోకోకు అక్కడ ప్రారంభించారు. దీంతో వాహనాలు భారీ ఎత్తున నిలిచిపోయాయి. నిందితుడిని ప్రజాక్షేత్రంలో ఉరితీయాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, వరంగల్ కమీషనర్ , మంత్రి వచ్చి సరైన హామీ ఇస్తేనే ధర్నా,రాస్తారోకో విరమిస్తామని భీష్మించుకోని కూర్చున్నారు. ధర్నా , రాస్తారోకో మృతుడికి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఓ వ్యక్తి పెట్రోల్ పోసుకోని ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించడంతో పోలీసులు ఆ బాటిల్‌ను తీసుకోని ఆవ్యక్తికి నచ్చచెప్పారు. రాస్తారోకో ఘటనకు నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్, నర్సంపేట టౌన్, రూరల్, నెక్కొండ సిఐలు, ఎస్సైలు ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా భారీ బందోబస్తును నిర్వహించారు. ధర్నా, రాస్తారోకో వద్ద నర్సంపేట మాజీ ఎంఎల్‌ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి చేరుకోని ధర్నాకు సంఘీభావం ప్రకటించారు. మృతుల కుటుంబానికి న్యాయం చేయాలని, బాధితుడికి కఠినంగా శిక్షించాలన్నారు. బెయిల్‌పై వచ్చి నింధితుడిలో ఆ కుటుంబానికి ఆపద ఉంటుందని ప్రభుత్వమే వారికి రక్షణ కల్పించాలని, కుటుంబానికి పెద్దదిక్కును కోల్పోయి ఆపిల్లలకు అన్ని విధాలుగా ఆదుకోవాలని, మృతుల కుటుంబాలకు రూ. 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, మృతుల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగంకల్పించాలని డిమాండ్ చేశారు.

## రుణమాఫీపై ఆంక్షలు విధిస్తే ఊరుకోం

ప్రజాపక్షం/వెంకటాపూర్: రుణమాఫీ అమలుపై ఆంక్షలు విధిస్తే ఊరుకోమని ఏకకాలంలో అర్హులైన రైతులందరికి రుణాలను మాఫీ చేయాలని బిజెపి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు భూక్య జవహర్‌లాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలను మరిచిపోతున్నారని ఆరోపించారు. మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. రైతు రుణమాఫీ రైతు భరోసా అమలు చేయడంలో పాటు వరి ధాన్యానికి రూ.500 బోనస్ వ్యవసాయ కూలీలకు రూ. 12వేలు, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులను అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో నర్సరీ పాఠాలు

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నర్సరీ పాఠాలు బోధించనున్నట్లు మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెంచేందుకు అమ్మ మాట అంగన్‌వాడి బాట పేరుతో జులై 15 నుండి వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమం అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా భద్రత, దత్తత, చైల్డ్ కేర్ అంశాలపై శిశు సంక్షేమశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కమిషనర్ కాంతివెస్లితో కలిసి జిల్లా సంక్షేమాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా యునెస్కో సహకారంతో రూపొందించిన న్యూట్రిషియన్ ఛాంపియన్ పుస్తకం, న్యూట్రిషియన్ కిట్లను ఆవిష్కరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నాసిరకం సరుకుల కట్టడికి క్షేత్ర స్థాయి అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆమె ఆదేశించారు. రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తీర్చిదిద్దాలని, భవనాలకు పెయింటింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని, చిన్నారులకు దేశంలోనే తొలిసారిగా త్వరలో యూనిఫాంలు అందిస్తామన్నారు. తెలంగాణను పోషకాహారలోపరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామన్నారు. మహిళలు, చిన్నారులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు.

## కలెక్టర్‌ను కలసిన జన్ను నరసయ్య



ప్రజాపక్షం/వర్ధన్నపేట : తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు వరంగల్ జిల్లాకు నూతన కలెక్టర్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సత్య శారదా దేవిని గురువారం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, కలెక్టర్ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్, బీసీ సంఘం నాయకులు మామిళ్ల చెన్నైలు ఉన్నారు.

## ఐతా ప్రకాష్‌రెడ్డికి అభినందనలు



ప్రజాపక్షం/వర్ధన్నపేట : స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఐతా ప్రకాష్‌రెడ్డికి వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు గురువారం హైదరాబాద్ ఆదర్శ నగర్‌లోని వారి కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య , భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు మరియు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న భద్రకాళి నవరాత్రి మహోత్సవాలు

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: కాకతీయుల రాజధాని ఏకశిలా నగరంగా చరిత్ర ప్రసిద్ది గాంచిన వరంగల్ మహా నగరంలో పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్రి మహోత్సవాలు గురువారం 6వ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం పూర్తి చేసిన అనంతరం అమ్మవారి ఉత్సవ మూర్తుల్లో ఇచ్ఛాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి విరోధిని మాతగాను షోడశీ క్రమాన్ని అనుసరించి వహ్నీ వాసినిగా అలంకరించి పూజారాధనలు నిర్వహించారు. విరోధిని నిత్య అమ్మవారు భక్తులకు శత్రు విజయం కలిగించును. వహ్నీ వాసిని కర్మ ఫలప్రాప్తి కలిగించుటయే గాక ఐశ్వర్యాభివృద్ధి కలిగించుకొని ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు మంచినీటి వసతి, ప్రసాద వితరణ తదితర ఏర్పాట్లు ఆలయ ఈవో పర్యవేక్షించారు.

## వేగంగా పోతన అభివృద్ధి పనులు

ప్రజాపక్షం/పాలకుర్తి: రెండు నెలల్లో పోతన స్మారక సమాధి వద్ద పర్యాటక శాఖ నిధులు నుంచి చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బమ్మెర గ్రామంలోని పోతన స్మారక సమాధి వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోతన స్మారక సమాధి వద్ద రూ.10కోట్లకు పైగా నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులు రెండు నెలల్లో పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా 25 ఫీట్లు గల ఎత్తులో పోతన కాంస్య విగ్రహం నెలరోజులలో ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. పాలకుర్తి, బమ్మెర, వల్మిడి గ్రామాలను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేపడతానన్నారు.